ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

| శనివారం | 30 ఆగస్టు , 2025 | పేజీలు : 06 |
| --- | --- | --- |

## సిబిఎస్ఇ సౌత్ జోన్ తైక్వాండో పోటీల్లో సత్తా

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** నల్లగొండ జిల్లా కు చెందిన ఆరుగురు క్రీడా కారులు ఆగస్టు 21 నుండి 24 వరకు జరిగిన సౌత్ జోన్ తైక్వాండో పోటీల్లో 4 బంగారు పతకాలు 2 వెండి పతకాలు సాధించారు.వారిని జిల్లా అడిషనల్ ఎస్పి జి రమేష్ అభినందించారు.సెప్టెంబర్ 3 నుండి 7 వరకు ఉత్తర్‌ప్రదేశ్ లోని ఇటావాలో జరిగే అంతర్జాతీయ పోటీలలో పాల్గొని విజయాలతో రావాలని ఈ సందర్భంగా క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో జిల్లా యువజన,క్రీడల అధికారి అక్బర్ అలీ, ఎస్‌జిఎఫ్ సెక్రటరీ విమల, తైక్వాండో అసోసియేషన్ సెక్రటరీ ఎండీ యానుస్ కమాల్, హాకి అసోసియేషన్ అధ్యక్షుడు కరీం తదితరులు పాల్గొన్నారు.



# వసూళ్ల దందా..!

### అంతర్రాష్ట్ర సరిహద్దు చెక్‌పోస్టు వద్ద ప్రైవేటు వ్యక్తులతో అక్రమాలు..
### చేతికి మట్టి అంటకుండా ఆర్‌టిఏ అధికారుల జాగ్రత్త!!
### కెమెరాను చూసి పరార్..




**ప్రజాపక్షం/సూర్యాపేట :** సూర్యాపేట జిల్లా సరిహద్దులోని కోదాడ మండలం చిమిర్యాల వద్ద 65వ జాతీయ రహదారిపై ప్రభుత్వం అంతరాష్ట్ర చెక్‌పోస్టును ఏర్పాటు చేసింది. అక్రమ రవాణాను అడ్డుకునేందుకు ఆర్‌టిఏ అధికారులు రాత్రింబవళ్లు విధులు నిర్వహిస్తున్నారు. రహదారిపై వచ్చే ప్రతి వాహనంపై నిఘా పెట్టి తనిఖీ చేయడం జరుగుతుంది. కొందరు అధికారులు విధి నిర్వహణలో అక్రమ రవాణాను అడ్డుకోకుండా వారి నుండి అక్రమంగా డబ్బులు వసూళ్లు చేస్తూ జేబులు నింపుకుంటున్నారు. ఈ వసూళ్ల దందా తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన నాటి నుండి కొనసాగుతుంది. అనేకమార్లు అధికారులు అక్రమంగా వాహనదారుల నుండి డబ్బులు వసూళ్లు చేస్తుండగా ఆయా పత్రికల్లో పెద్దఎత్తున వార్తలు ప్రచురితమయ్యాయి. కొంతమంది అధికారులపై ఉన్నతాధికారులు చర్యలు కూడా తీసుకున్న సందర్భాలు ఉన్నాయి. అయినా అధికారులు మాత్రం అక్రమ వసూళ్ల దందాను మాత్రం మానుకోవడంలేదు. తాజాగా శుక్రవారం ఇదే చెక్‌పోస్టు వద్ద వాహనదారులను తనిఖీల పేరుతో అడ్డుకొని ప్రైవేటు వ్యక్తులు అక్రమంగా డబ్బులు వసూళ్లు చేస్తుండగా రహదారిపై వెళ్తున్న ఓ వ్యక్తి తన సెల్‌ఫోన్‌లో ఈ దృశ్యాలను రికార్డు చేశాడు. అతను రికార్డు చేస్తున్న విషయాన్ని గుర్తించిన వారు అక్కడి నుండి పరారయ్యారు. ఇది ఇలా ఉంటే ఓ వాహనదారుడు అక్కడ విధుల్లో ఉన్న ఆర్‌టిఏ అధికారికి డబ్బులు ఇస్తుండగా తీసుకునేందుకు ముందుకు వచ్చి కెమెరాలో రికార్డు చేస్తున్న దానిని గమనించి డబ్బులు తీసుకునేందుకు నిరాకరించారు. ఈ వీడియో రికార్డులు సోషల్‌మీడియాలో వైరల్ అవుతున్నాయి. దీంతో ఆర్‌టిఏ అధికారుల అక్రమ వసూళ్లు మరోసారి బయటపడింది. వీరి అక్రమ వసూళ్ల వెనుక ఉన్నతాధికారుల ప్రమేయం ఉందా.. లేదా అన్నది తెలియాల్సి ఉంది. దీనిలో ఉన్నతాధికారుల పాత్ర లేకుంటే సదరు క్రింది స్థాయి అధికారిపై ఏ చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సిందే.

**తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల సరిహద్దు చెక్‌పోస్టు వద్ద వసూళ్ల దందా జోరుగా సాగుతుంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుండి తెలంగాణ రాష్ట్రం ప్రత్యేకంగా ఏర్పడిన తరువాత జిల్లాలోని కోదాడ మండలం చిమిర్యాల వద్ద 65వ జాతీయ రహదారిపై అంతరాష్ట్ర సరిహద్దు చెక్‌పోస్టును ప్రభుత్వం ఏర్పాటు చేసింది. అక్రమ రవాణాలను అడ్డుకోవల్సిన ఆర్‌టిఏ అధికారులు తమ చేతికి మట్టిఅంటకుండా ప్రైవేటు వ్యక్తులతో చెక్‌పోస్టు వద్ద అక్రమ వసూళ్లు చేయిస్తున్నారు. ఈ దృశ్యా లను రహదారి వెంట వెళ్తున్న ఓ వ్యక్తి తన సెల్‌ఫోన్‌లో రికార్డు చేస్తుండగా గమనించి ఓ వాహనదారుడు ఇస్తున్న డబ్బులను ఆర్‌టిఏ అధికారి తీసుకునేందుకు నిరాకరించగా, వాహన దారుల నుండి డబ్బులు వసూళ్లు చేస్తున్న ప్రైవేటు వ్యక్తులు అక్కడి నుండి పరారయ్యారు. ఈ దృశ్యాలు సోషల్‌మీడియాలో పెద్దఎత్తున వైరల్ అవుతున్నాయి.**



## నాణ్యత ప్రమాణాలతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం
### కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** ఇందిరమ్మ ఇండ్లను నాణ్యత ప్రమాణాలతో నిర్మించుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయ సమావేశ మందిరంలో సూర్యాపేట మున్సిపాలిటి పరిధిలోని లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల పట్టాలను పంపిణీ చేశారు. సూర్యాపేట మున్సిపాలిటి పరిధిలో ఉన్న 48 వార్డుల నుండి 318 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యాయని, ఇందిరమ్మ ఇండ్లను 400 నుంచి 600 చదరపు అడుగులలో నిర్మించుకోవాలని, ముగ్గులు పోసిన తర్వాత ఫోటో క్యాప్చర్ చేస్తామని బేస్‌మెంట్ పూర్తి కాగానే లక్ష రూపాయలు, స్లాబ్ లెవల్ గోడలు పూర్తి కాగానే లక్ష రూపాయలు, స్లాబ్ పూర్తి కాగానే 2లక్షల రూపాయలు, ఇల్లు పూర్తి కాగానే లక్ష రూపాయలు ఇలా నాలుగు దశలలో 5లక్షల రూపాయలను ప్రభుత్వం ఆర్థిక సహాయం చేస్తుందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లకు ప్రభుత్వం ఇసుక ఉచితంగా ఇస్తుందని రవాణా ఖర్చులు మాత్రం లబ్ధిదారులు తాపీమేస్త్రీలు, సిమెంటు, ఇనుము లాంటి నిర్మాణ సామాగ్రి ధరలు అదుపులో ఉంచేందుకు మున్సిపాలిటి స్థాయిలో ధరల నియంత్రణకు ఆర్‌డిఓ స్థాయిలో ధరల మానిటరింగ్ కమిటి ఏర్పాటు చేశామన్నారు. లబ్ధిదారులందరూ ప్రభుత్వం నిర్మించిన మోడల్ ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించి తక్కువ ఖర్చుతో నాణ్యతతో ఇండ్లు కట్టుకోవాలని కలెక్టర్ అన్నారు. సూర్యాపేట మార్కెట్ కమిటి చైర్మన్ కొప్పుల వేణారెడ్డి మాట్లాడుతూ సూర్యాపేట మున్సిపాలిటి పరిధిలో 318 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల పత్రాలు ఇస్తున్నామని, పేదవారికి ఇంకెవరికైనా ఇండ్లు రానివారు ఉంటే మరల దరఖాస్తు చేసుకోవాలని, అర్హత ఉన్న వారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఓ వేణుమాధవ్, హౌజింగ్ పిడి సిద్దార్థ, సూర్యాపేట మున్సిపల్ కమీషనర్ హనుమంతరెడ్డి, ఎస్‌సి కార్పొరేషన్ ఈడి శ్రీనివాస్ నాయక్, హౌసింగ్ ఇన్‌స్పెక్టర్ అబ్దుల్లా, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# వేలం వేయాల్సిందే..!

### వర్తక సంఘం దుకాణాలపై ఫిర్యాదులు
### జీవనోపాధికి స్థానికుల డిమాండ్
### వర్తక సంఘం పేరుతో శాశ్వత వ్యాపారం
### టెండర్‌లో దక్కిన దుకాణాలు...
### ఒక్కొక్కటిగా వర్తక సంఘంలో విలీనం
### పైరవీలకు ఆలయ యంత్రాంగం సహకారం

**ప్రజాపక్షం/యాదగిరిగుట్ట :** శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి యాదగిరిగుట్ట దేవస్థానంలో వర్తక సంఘం దుకాణాలకు వేలం వేయాల్సిందేనని స్థానికులు పట్టుబడుతున్నారు. ఇందుకోసం దేవాదాయశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్య, కమిషనర్, ఆలయ ఈవో ఎస్. వెంకట్రావుకు ఈ మేరకు ఫిర్యాదులు అందజేశారు. ఆలయ పునర్నిర్మాణంలో స్థిర, చరాస్తులు కోల్పోయిన నిర్వాసితులకు ఎలాంటి అవకాశం వర్తక సంఘంలో లేదు. వర్తక సంఘాన్ని రద్దుచేసి ఆ దుకాణాలకు కూడా టెండర్లు నిర్వహిస్తే కొత్తవారికి అవకాశం దక్కడంతో పాటు మరింత ఆదాయం చేకూరవచ్చని స్థానికుల ద్వారా ఫిర్యాదులు అందుతున్నాయి. సర్వం కోల్పోయి జీవనోపాధికి ఇబ్బందులు ఎదుర్కొంటున్న తమకు వర్తక సంఘం రద్దు చేయని ఎడల మాకు కూడా నిర్వాసితుల కోటాలో దుకాణాలు కేటాయించాలని డిమాండ్ పెరుగుతుంది. వర్తక సంఘం సభ్యుల ఆగడాలు, పైరవీలకు ఆలయ యంత్రాంగం పూర్తి సహకారం అందిస్తూ ఉంది. అదే విధంగా టెండర్ల ద్వారా దక్కిన దుకాణాల గడువు పొడగింపుకు వర్తక సంఘం ప్రోత్సాహంతో పైరవీలు ముమ్మరం చేశారు. వర్తకు సంఘంలోని ఒక్కో దుకాణానికి టెండర్లు నిర్వహిస్తే ఏడాదికి రూ. 1.80 కోట్ల నుండి రూ 2 కోట్ల వరకు ఆదాయం సమకూరే అవకాశం ఉంది. టెండర్ల ద్వారా వచ్చిన దుకాణాలే కాలక్రమేణ వర్తక సంఘం ద్వారా శాశ్వత దుకాణాల కోసం ప్రయత్నిస్తుంటారు. టెండర్ల ద్వారా ప్రవేశించిన వారందరూ పైరవీలతో వర్తక సంఘంలో చేరితే దేవస్థానం ఆదాయం సంగతి ఆ దేవుడే ఎరుగు. రాను రాను వర్తకు సంఘం బలోపేతం కాగా దేవస్థానానికి ఆదాయం సమకూర్చేందుకు చేస్తున్న ప్రయత్నంలో వర్తక సంఘంలోని దుకాణాలకు టెండర్లకు ఎందుకు నిర్వహించలేకపోతున్నారని అధికారుల తీరును నిలదీస్తున్నారు. పైరవీలతో కూడిన వర్తక సంఘానికి అనుకూలంగా ఆలయ అధికార యంత్రాంగం పనిచేస్తోందని ఆరోపణలు ఉన్నాయి. వర్తక సంఘంలోని దుకాణాలను విచారించిన లీజుదారులు ఎందరున్నారోనని తేలనుంది.

అయితే వర్తక సంఘం పేరుతో కొండపైన వ్యాపారులు ఇప్పటికే తిష్ట వేశారు. టెండర్లు నిర్వహించిన కొన్ని దుకాణాలకు అవకాశాన్ని బట్టి పరపతి పలుకుబడి ఉపయోగించి ఒక్కొక్కరుగా వర్తక సంఘంలో చేరుతున్నారు. ఇలా టెండర్ ప్రక్రియ నుంచి వర్తక సంఘంలోకి మారడంతో దేవస్థానానికి రూ. కోట్లల్లో దుకాణాల ద్వారా సమకూరే వార్షిక ఆదాయానికి భారీగా గండి పడుతుంది. ఆలయ పునర్నిర్మాణంలో భాగంగా ప్రధాన రహదారిపై దుకాణాలు కోల్పోయిన నిర్వాసితులకు ప్రత్యేకంగా కొండకింద ఆధ్యాత్మిక వాడల్లో దుకాణ సముదాయాలు నిర్మించారు. కానీ ఆ సముదాయాలు నిధులలేమితో ఇంకా వ్యాపారులకు అప్పగించలేదు. ఇదిలా ఉండగా గత ప్రభుత్వం కొండపైన దుకాణాల నిర్వహణ నిషేధించింది. రాష్ట్ర స్థాయి పైరవీలతో వర్తక సంఘం ఆధ్వర్యంలో వ్యాపారులు దుకాణాలు ఏర్పాటు చేసి తిరిగి తిష్ట వేశారు. వీటిలో అదే పైరవీలతో టెండర్ ద్వారా దక్కించుకున్న దుకాణాలు శాశ్వత ప్రాతిపదికన వర్తక సంఘంలో విలీనమవుతు వస్తున్నాయి. వీటిని అడ్డుకునేందుకు టెండర్లకు ఆహ్వానిస్తేనే ఎంతో మంది ఔత్సాహికులు జీవనోపాధి కోసం ముందుకు వచ్చే అవకాశం ఉంది.





## ఆర్థిక సహాయం

**ప్రజాపక్షం/ రామన్నపేట:** మండలంలోని దుబ్బాక గ్రామంలో 2003/04 బ్యాచ్‌లో తమతో చదువుకు బాల్య స్నేహితుడు నన్నెపాక రాంకుమార్ తండ్రి యాదయ్య అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతిచెందారు. విషయం తెలుసుకున్న బాల్య స్నేహితులు శుక్రవారం రాంకుమార్‌ను పరామర్శించి రూ.17వేలతో పాటు 50కేజీల బియ్యం అందించారు. కార్యక్రమంలో స్నేహితులు ఉన్నారు.

## ‘డబుల్’ ఇండ్లు ఇవ్వాలి



**ప్రజాపక్షం/చివ్వెంల :** గత ప్రభుత్వ హయాంలో చివ్వెంల మండలం మోదిన్‌పురం గ్రామంలో నిర్మించిన 50 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అర్హులైన పేదలకు సెప్టెంబర్ 10 వరకు పట్టాలు ఇవ్వకపోతే సిపిఎం ఆధ్వర్యంలో సామూహికంగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను స్వాధీనం చేసుకుంటామని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు అన్నారు. శుక్రవారం సిపిఎం పార్టీ చివ్వెంల మండల కమిటి ఆధ్వర్యంలో మండల పరిధిలోని మోదిన్‌పురం గ్రామంలో గత ప్రభుత్వ హయాంలో నిర్మించిన 50 డబుల్ బెడ్ రూం ఇండ్లను సిపిఎం ప్రజాపోరు యాత్రలో భాగంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఇట్టమళ్ల స్టాలిన్, బచ్చలకూర రామ్‌చరణ్, బొప్పాని సులేమాన్, ఇరుగు సైదులు, రాంబాబు, సగరపు బిక్షం, గణేష్, మోతె బిక్షం, దత్తూరి రాములమ్మ, సాలమ్మ పాల్గొన్నారు.

## అసెంబ్లీ ,మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్లకు సన్మానం

**ప్రజాపక్షం/మోటకొండూర్ :** మోటకొండూరు మండల కేంద్రంలో ఆలేరు అసెంబ్లీ యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ భమాండ్ల ఉమేష్, మండల యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ కొల్లూరి హరిబాబు, గువ్వ మహేష్‌లను పట్టణ శాఖ అధ్యక్షులు బుగ్గ కొమురయ్య, మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు జూకంటి మధుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేయగా ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ తండ పాండురంగం గౌడ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ భాస్కరుని రఘునాథ రాజు, జిల్లా నాయకులు భమాండ్ల శ్రీనివాస్ పాల్గొని శాలువాతో సత్కరించి, స్వీట్లు పంచి హార్థిక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మాజీ ఉపాధ్యక్షులు భమాండ్ల అశోక్, మాజీ ప్రధాన కార్యదర్శి వంగాల మల్లేష్ గౌడ్, మాజీ వార్డు సభ్యులు కాంభోజు నాగరాజు, ఆలేరు అసెంబ్లీ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బుగ్గ మహేష్, ఆరెగూడెం గ్రామ శాఖ అధ్యక్షులు పేరబోయిన న కార్తీక్ పాల్గొన్నారు.




# వ్యవసాయ ప్రణాళిక లేకనే యూరియా కొరత



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యం, రాష్ట్ర ప్రభుత్వానికి ముందస్తు వ్యవసాయ ప్రణాళిక లేకపోవడంతోనే రాష్ట్రంలో యూరియా కొరత ఏర్పడిందని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన స్థానికంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో 15లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉండగా కేంద్ర ప్రభుత్వం కేవలం 9.8లక్షల మెట్రిక్ టన్నుల యూరియా మాత్రమే కేటాయించిందని ఇందులో ఇప్పటివరకు కేవలం 5లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అందించారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం కావాలనే రాష్ట్రానికి యూరియా తక్కువగా పంపించి రైతులను ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి తీసుకొచ్చి రాష్ట్రంలో రైతులకు సరిపడా యూరియా అందేలా కృషి చేయాలన్నారు. అదేవిధంగా కురుస్తున్న వర్షాలకు ప్రజలు సీజనల్ వ్యాదుల బారిన పడకుండా వైద్యులను గ్రామీణ ప్రాంతాలకు పంపించి మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. కార్యక్రమంలో డబ్బికార్ మల్లేష్, వీరేపల్లి వెంకటేశ్వర్లు, రవినాయక్, గౌతంరెడ్డి, బావండ్ల పాండు, రెమిడాల పరుశురాములు, అప్పారావు, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే చొరవతో అదనపు ట్రాన్స్‌ఫార్మర్లు మంజూరు



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి చొరవతో మండలంలోని పలు గ్రామాలకు అదనపు ట్రాన్స్ఫార్మర్లు మంజూరు అయినట్లు పోచంపల్లి మండల విద్యుత్ అధికారి శ్రీనివాస్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పలు గ్రామాల మౌలిక వస్తువుల కల్పనలో భాగంగా ఎమ్మెల్యే వివిధ గ్రామాల పర్యటనలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న క్రమంలో ఆయనకు గత కొంత కాలంగా లో వోల్టేజీ సమస్యను ఎదుర్కొంటున్న గ్రామాలు దేశముఖి, పిల్లాయిపల్లి, జూలూరు, జలల్పూర్ ఏరియాలలో వోల్టేజీ సమస్యలపై ప్రజలు రైతులు వినతి పత్రాలు సమర్పించిన మేరకు స్పందించి విద్యుత్ అధికారులను నివేదికను కోరగా వెంటనే ఆయన సంబంధిత శాఖకు ఆదేశాలు ఇచ్చి అదనపు ట్రాన్స్ఫార్మర్లను మంజూరు చేయించారని తెలిపారు. దీంతో ప్రజలు, రైతులు ఎమ్మెల్యేకు విద్యుత్ అధికారులు ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేస్తూ హర్షం వ్యక్తం చేశారు. మంజూరైన ట్రాన్స్ఫార్మర్లను విద్యుత్ లో వోల్టేజ్ సమస్య ఎదుర్కొంటున్న ఉన్న ఆయా గ్రామాలలో ఏర్పాట్లు చేస్తున్నట్లు ఏఈ తెలిపారు.

# ధ్యాన్ చంద్ స్ఫూర్తిగా క్రీడల్లో రాణించాలి




**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** భారతీయ హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్ చంద్ను స్ఫూర్తిగా తీసుకొని ప్రతిభ కనబరిచి క్రీడల్లో రాణించి దేశానికి గర్వకారణంగా నిలవాలని విజ్ఞాన్స్ యూనివర్సిటీ డైరెక్టర్ డాక్టర్ ఎం.సుబ్బారావు విద్యార్థుల్లో క్రీడా పోటీని ఉద్బోధించారు. యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లి మండలం దేశ్ముఖి గ్రామంలోని విజ్ఞాన్స్ యూనివర్సిటీలో ఫిజికల్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉత్సాహభరితంగా జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. వారితో పాటు ఆయా విభాగాల డీన్లు, డైరెక్టర్లు, అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/కోదాడ:** హాకీ క్రీడాకారుడు ధ్యానచంద్ క్రీడా స్ఫూర్తిని తీసుకుని విద్యార్థులు రాణించాలని, శారీరక, మానసిక దృఢత్వానికి క్రీడలు ఉపయోగపడతాయని కోదాడ మండల విద్యాధికారి సలీంష రిఫ్ అన్నారు. శుక్రవారం కోదాడ పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో ఆగస్టు 29 జాతీయ క్రీడా దినోత్సవం, తెలుగుభాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని పాఠశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం హాకీ క్రీడాకారుడు ధ్యాన చంద్ ఫోటోకు పూలమాలంకరణ చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు మార్కేండేయ, ఉపాధ్యాయులు హేమలత, పిడిఎయ్ నర్సయ్య, ఎం.వీరబ్రహ్మాచారి, ఎం. చిన్నప్ప, జానకిరామ్, విద్యార్థులు పాల్గొన్నారు.




**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** భాష కేవలం మాట్లాడడానికే పరిమితం కాదని అది సంస్కృతి సాంప్రదాయాల వారధి అని దానిని పరిరక్షించనప్పుడే మన తెలుగుజాతి మనుగడ సాధ్యమవుతుందన్నారు. కనుక భాష పరిరక్షనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కేఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రధానచార్యులు మలిగిరెడ్డి భీమార్జునరెడ్డి అన్నారు. కళాశాలలో తెలుగు భాష దినోత్సవం సందర్భంగా గిడుగు రామ్మూర్తి జయంతిని ఘనంగా నిర్వహించి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం హాకీ మాంత్రికుడు ధ్యాన్ చంద్ జయంతిని కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటా నికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ శివకృష్ణ, అధ్యాపకులు వెంకటరమణ, నాగరాజు, విద్యార్థులు పాల్గొన్నారు.



## గణేష్ ఉత్సవాల్లో విఘాతం కలిగించొద్దు

**ప్రజాపక్షం/సూర్యాపేట :** గణేష్ ఉత్సవాల్లో విఘాతం కల్పిస్తే కఠిన చర్యలు తప్పవని సూర్యాపేట పట్టణ సిఐ వెంకటయ్య హెచ్చరించారు. శుక్రవారం గణేష్ నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా ఎస్‌పి నరసింహ ఆదేశాల మేరకు అత్యధిక సార్లు డ్రంకన్ డ్రైవ్‌లో పట్టుబడ్డ 32 మందికి కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ వెంకటయ్య మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలన్నారు. మద్యం సేవించి మద్యం మత్తులో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారినైనా సహించేది లేదన్నారు. అదేవిధంగా ఊరేగింపుల సమయంలో భక్తిగీతాలు, శాంతి సందేశాలు, సాంస్కృతిక కార్యక్రమాలు మాత్రమే నిర్వహించే విధంగా ప్రతి ఒక్కరు తనవంతు బాధ్యత వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం, సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా డిప్యూటీ పోస్ట్‌మాస్టర్‌కు అరుదైన గౌరవం



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** సూర్యాపేట జిల్లా డిప్యూటి పోస్ట్ మాస్టర్‌బొజ్జ సునీల్ కుమార్‌కు అరుదైన గౌరవం దక్కింది. తెలంగాణ సర్కిల్ విభాగంలో పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్, గ్రామీణ రూరల్ పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ పాలసీల విభాగంలో అత్యధికంగా సూర్యాపేట జిల్లా నుంచి సేకరించి రాష్ట్రంలోనే మొదటి స్థానం సంపాదించారు. ఈ సందర్భంగా గురువారం హైదరాబాద్ డాగ్‌భవన్‌లో జరిగిన అవార్డుల ప్రధానోత్సవంలో తెలంగాణ రాష్ట్ర చీఫ్ పోస్ట్‌మాస్టర్ జనరల్ చేతుల మీదుగా ఉత్తమ ప్రశంసా పత్రంతోపాటు షీల్డ్ బహుమానం అందుకున్నారు. అనంతరం రాష్ట్రంలో మొదటి స్థానం సాధించినందుకు సునీల్‌ను అభినందించారు. ఆయన అవార్డు పొందడం పట్ల జిల్లా సూపరింటిండెంట్ వడ్లమూడి వెంకటేశ్వర్‌తో పాటు ఈస్ట్, వెస్ట్ ఇన్‌స్పెక్టర్లు, పోస్ట్‌మాస్టర్లు, ఇతర పోస్టల్ సిబ్బంది అభినందించారు.

## ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం నిర్లక్ష్యం

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** పోచంపల్లి మండల వ్యాప్తంగా నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ తాసిల్దార్ కార్యాలయం ముందు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం ధర్నా నిర్వహించి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ మాట్లాడుతూ మండల పరిధిలోని శివ రెడ్డి గూడెం గ్రామ పంచాయతీ సంబంధించిన స్థలాన్ని అదే గ్రామానికి చెందిన ఒక వ్యక్తి గ్రామపంచాయతీ కార్యదర్శి సహకారంతో ఆ స్థలాన్ని తన ఇంటి నెంబరు వేసి రసీదు రాసి ఇవ్వడంతో దాని సహాయంతో ఆ స్థలాన్ని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్నాడని ఆరోపించారు. తప్పుడు రసీదు ఇచ్చిన కార్యదర్శి పై అధికారులు చర్యలు తీసుకొని బదిలీ చేశారు. కానీ తిరిగి ఆ స్థలాన్ని గ్రామపంచాయతీకీ తిరిగి అప్పజెప్పలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి, పట్టణ కార్యదర్శి దుబ్బాక జగన్, సిపిఎం సీనియర్ నాయకులు గూడూరు అంజిరెడ్డి, మండల కార్యదర్శి వర్గ సభ్యులు పగిళ్ల లింగారెడ్డి, ప్రసాదం విష్ణు, గూడూరు బుచ్చిరెడ్డి పాల్గొన్నారు.





## ఆర్థిక సహాయం అందజేత

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** కుక్కడం గ్రామానికి చెందిన షేక్ మన్సూర్ పెయింటింగ్ పనులు చేసుకుంటూ జీవిస్తుండగా ఇటీవల పని చేస్తుండగా ప్రమాదవశాత్తు కిందపడి గాయపడ్డాడు. విషయం తెలుసుకున్న సీఐటీయూ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు డబ్బికార్ మల్లేష్ కార్మికుల ఆధ్వర్యంలో మన్సూర్ కుటుంబానికి రూ.60వేల ఆర్థిక సహాయం అందచేసి మాట్లాడారు. కార్యక్రమంలో వీరేపల్లి వెంకటేశ్వర్లు, బావండ్ల పాండు, లక్ష్మీనారాయణ, బీఎం.నాయుడు, మంద రాజు, నసీర్, బుచ్చిబాబు, హాఫీజ్, షాహిబ్, జాని, జావేద్ తదితరులు పాల్గొన్నారు.

## హరికృష్ణ వర్ధంతి



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** మాజీ మంత్రి, రాజ్యసభ సభ్యుడు దివంగత నందమూరి హరికృష్ణ 7వ వర్ధంతిని పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు వడ్డెబోయిన శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. పేద ప్రజల అభ్యున్నతికి హరికృష్ణ అనేక సేవలు అందించారని అన్నారు. ప్రతి ఒక్కరు ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో మైనార్టీ నాయకులు నసీరొద్దిన్ బాబా, రాష్ట్ర వాణిజ్య సెల్ నాయకులు ఏచూరి అనంతరాములు, ఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు మచ్చ సైదులు, నాయకులు రావిరాల నాగేందర్, కస్తూరి సత్యనారాయణ, పొట్ల శంకర్‌రావు, సజ్జల వెంకట్‌రెడ్డి, రూపావత్ రమేష్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## అధికలోడ్ విద్యుత్ సమస్యకు పరిష్కారం

**ప్రజాపక్షం/తుర్కపల్లి** : మండలంలోని ఇబ్రాహీంపురం గ్రామంలో గత కొన్ని రోజులుగా పెరుగుతున్న విద్యుత్ లోడ్ అధిక ఒత్తిడి సమస్యను గమనించి గ్రామంలో ప్రజలకి ఏలాంటి ఇబ్బందులు లేకుండా ఉండాలని జూనియర్ లైన్‌మెన్ డి.సాయికుమార్ ఈ విషయాన్ని ఏఈ దగ్గర చర్చించడం జరిగిందని, వెంటనే ఏఈ స్పందించి ఓవర్ లోడ్ కింద 25 కేవి ట్రాన్స్ఫార్మర్‌ను సాంక్షన్ చేయడం జరిగిందని శుక్రవారం అట్టి ట్రాన్సపార్మర్‌ను గ్రామంలో ఏర్పాటు చేసినట్లు జెఎల్ఎం తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కారోబార్ రాజు, గ్రామస్థులు మహేందర్ రెడ్డి, భూపాల్ రెడ్డి, మహేందర్, ప్రవీణ్, భాను తదితరులు పాల్గొన్నారు.



# జాతీయ కుటుంబ సంక్షేమ పథకం గడువు పెంచాలి



**ప్రజాపక్షం/మాడుగులపల్లి:** కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న జాతీయ కుటుంబ సంక్షేమ పథకం గడువు పెంచాలని సిపిఐ జిల్లా సమితి సభ్యులు జిల్లా యాదగిరి డిమాండ్ చేశారు.శుక్రవారం మాడుగులపల్లి మండల పరిషత్ అధికారికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 7 8 ఏళ్లుగా వివిధ రకాల కారణాల వల్ల భర్త మరణించిన వితంతు మహిళల కు కేంద్ర ప్రభుత్వం అందించే ఆర్థిక సహాయము ప్రతి ఒక్కరికి అందాలంటే మరో పది రోజులు గడువు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు వితంతు మహిళలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ అందించే సంక్షేమ పథకాలలో వితంతు ఒంటరి మహిళలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. గత పదిహేనుగా గత ప్రభుత్వం అమలు చేయని పెన్షన్లను ఈ ప్రభుత్వము అదే ధోరణి అనుసరిస్తూ పెన్షన్ను అందించడంలో పూర్తిగా విఫలమైందని అన్నారు. ఇప్పటికైనా వితంతు మహిళలకు పెన్షన్లను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ మహిళా అధ్యక్షులు నాగమణి కార్యదర్శి స్వప్న,కమిటీ సభ్యులు జానకమ్మ, ఎల్లమ్మ, అచ్చమ్మ,సైదమ్మ,జానకమ్మ,మార్తమ్మ,అబ్బాస్ తదితరులు పాల్గొన్నారు.

# మురుగు నీటిలో వరి నాట్లువేసి నిరసన



**ప్రజాపక్షం/ నిడమనూరు:** మండల పరిధి రేగుల గడ్డ గ్రామంలో డ్రైనేజీ సౌకర్యం లేకపోవడంతో మురుగునీరు,వర్షం నీరు రహదారులపై ప్రవహిస్తుండడంతో సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహించిన సర్వే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం గ్రామస్తులు వీధులలోనీ మురుగు నీటిలో వరి నాట్లు వేసి నిరసన తెలిపారు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొండేటి శ్రీను, మండల కార్యదర్శి కందుకూరి కోటేష్ లు ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాలలో మురుగు కాలువలు లేకపోవడం, అంతర్గత రహదారులు సరిగా లేకపోవడంతో డ్రైనేజీ నీరు వర్షపు నీరు రహదారులపై నిలిచిపోతుందని దీని ద్వారా రాకపోకలకు ఇబ్బంది కలగడమే కాకుండా గ్రామస్తులకు సీజనల్ వ్యాధుల బారినప్పుడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు నలబోతు సోమయ్య, జగతి బలరాం, శ్రీలక్ష్మి, గంగరాజు, మాతంగి ఏడుకొండలు, లింగంపల్లి ముత్తయ్య, ముంత మారయ్య,కొండలు,కడారి మల్లయ్య,శ్రీను,నాగరాజు,సావిత్రమ్మ,లింగమ్మ, వెంకమ్మ, జంగిల్ సైదమ్మ,వాగుడొతు మంగీతి పాల్గొన్నారు.

# ప్రమాదకరంగా ప్రవహిస్తున్న మూసీ



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి** : రాష్ట్రవ్యాప్తంగా ఆకస్మిక క్లౌడ్ బరస్ట్ భారీ వర్షాలు కురుస్తున్నందు వల్ల నదులు వాగులు వంకలు ఉప్పొంగి ప్రమాదకరంగా ప్రవహిస్తున్నాయి. ఎగువన కురుస్తున్న భారీ వర్షాల కారణంగా మూసీ నదిలోకి వరద ప్రవాహం పెరిగి ప్రమాదకరంగా ప్రవహిస్తూ రాకపోకలకు తీవ్ర ఆటంకంగా మారింది. ముఖ్యంగా మండలంలోని జూలూరు రుద్రవెల్లి బ్రిడ్జి పై నుండి మూసి నది ఉధృతంగా ప్రవహిస్తుంది. దీంతో ప్రాణ నష్టం ప్రమాదాలు సంభవించకుండా అధికారులు రహదారికి అడ్డంగా భారీ కేడ్లను ఏర్పాటు చేసి పోలీసులను కాపుల నుంచి రాకపోకలను నిలిపివేశారు. ఈ నేపథ్యంలో అధికారులు మత్స్యకారులు చేపట వేటకు వెళ్లకూడదని సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకుని తీవ్రంగా ప్రవహిస్తున్నప్పుడు దాటవద్దని హెచ్చరించారు. అధికారుల సూచనలు తప్పకుండా పాటించాలని లేనియెడల ప్రమాదాలు పొంచి ఉంటాయని సూచించారు. కాగా తరచుగా భారీ వర్షాలు కురుస్తున్న ప్రతిసారి రాకపోకలకు అంతరాయం కలగటమే కాకుండా జిల్లా కేంద్రానికి ప్రత్యమ్నాయ మార్గాల కోసం అన్వేషించవలసి వస్తుంది. శాశ్వత పరిష్కారం కోసం జిల్లా వ్యాప్తంగా ఎదురుచూస్తున్నారు.

## ప్రభుత్వ కార్యాలయాలకు పక్కా భవనాలు నిర్మించాలి



**ప్రజాపక్షం/మోటకొండూర్** : ప్రభుత్వ కార్యాలయాలకు పక్కా భవనాలు నిర్మించాలని భారతీయ జనతా పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి తడిసిన మల్లారెడ్డి అన్నారు. శుక్రవారం భారతీయ జనతా పార్టీ మోటకొండూర్ మండల శాఖ అధ్యక్షులు యెల్లంల శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో మండల పరిధిలోని కాటేపల్లి వాగు, మోట కొండూర్ బిక్కేరు వాగు, మండల ప్రజా పరిషత్ కార్యాలయం, ప్రాథమిక పాఠశాలను నాయకులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ మండల కేంద్రంలో సబ్ రిజిస్టర్ తాసిల్దార్ కార్యాలయం, మండల ప్రజా పరిషత్ కార్యాలయాలకు స్థలాలు కేటాయించి పక్కాభవనాలు నిర్మించాలని. ప్రతి ఏడాది వర్షాకాలంలో కాటేపల్లి నుంచి మోటకొండూర్ కు వచ్చే మార్గంలో ఉన్న రెండు వాగుల వల్ల ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని వాగులు పొంగిపొర్లడం వల్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడుతుందని వాగుల పై వెంటనే బ్రిడ్జిలు ఎత్తుగా నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చిర్ర రవీందర్, అనంతుల పాండు రంగారెడ్డి, పల్లా జితేందర్ రెడ్డి, గాజుల బాలరాజ్ గౌడ్, మల్గ అశోక్, భూమండ్ల సతీష్, పేరబోయిన నరేష్, శివ శంకర్, జూలికపల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ కుటుంబ ప్రయోజన పథకాన్ని సద్వినియోగం



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కింద దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న 18 నుంచి 59 సంవత్సరాల మధ్య కుటుంబ పెద్ద పురుషులు లేదా మహిళలు సహజ లేదా ప్రమాదవశాత్తు మృతిచెందినట్లయితే కుటుంబానికి రూ.20వేల ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందని మున్సిపల్ కమీషనర్ జి.శ్రీనివాస్ అన్నారు. పథకం కింద లబ్ధి పొందేందుకు దరఖాస్తులను మున్సిపల్ కార్యాలయంలోని మెప్మా సెక్షన్‌లో అందించాలన్నారు. దరఖాస్తుతోపాటు మృతిచెందిన వ్యక్తికి సంబంధించిన మరణ ధృవీకరణ పత్రం, వ్యక్తిగత గుర్తింపు పత్రం, చిరునామా రుజువు, రేషనకార్డు ధృవపత్రం అందించాలన్నారు. ఆదార్ లింక్ చేసిన బ్యాంకు ఖాతా లేదా పోస్టాఫీసు ఖాతా వివరాలతోపాటు ఒక పాస్ ఫోటోను జత చేసి సమర్పించాలన్నారు.

## ఉపాధ్యాయులు సంఖ్యను పెంచాలని ఎంఇఒకు వినతి



**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం బండకొత్తపల్లి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు తగిన విధంగా ఉపాధ్యాయుల కేటాయించాలని కోరుతూ శుక్రవారం గ్రామస్థులు ఎంఈవోకు వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా గ్రామస్థులు, విద్యార్థులు తల్లిదండ్రులు మాట్లాడుతూ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో సుమారు 90 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని, పాఠశాలలో విద్యార్థులకు సరిపడా ఉపాధ్యాయులు లేకపోవడంతో పాఠశాలలో విద్యను బోధించే వారు లేకపోవడంతో విద్యార్థులు విద్యకు దూరం అవుతున్నారని అన్నారు. కొంత మంది విద్యార్థులను వారి తల్లిదండ్రులు ప్రైవేట్ పాఠశాలలో చేర్పిస్తున్న పరిస్థితులు నెలకొంటున్నాయని ఇప్పటికైన ఎంఈవో స్పందించి పాఠశాలలో ఉపాద్యాయులను భర్తీ చేయాలని కోరారు. సాయి, విక్రమ్, ప్రశాంత్, కల్యాణ్, సంతోష్, సోమలక్ష్మి , వెంకటేష్ విద్యార్థులు తల్లిదండ్రుల పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీకి ఉత్తరాలు రాసిన ఉద్యమకారులు

**ప్రజాపక్షం/వలిగొండ :** కాంగ్రెస్ అగ్రనేత, లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీని అమలు చేయాలని కోరుతూ శుక్రవారం ఉద్యమకారుల ఫోరం వలిగొండ మండల అధ్యక్షుడు మారగోని శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఉత్తరాలు పంపారు. ఈ సందర్భంగా ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జోగు అంజన్న, మైనార్టీ సెల్ రాష్ట్ర కన్వీనర్ ఎస్ కే చాంద్ పాషా, ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షుడు శీలం స్వామి మాట్లాడుతూ ఉద్యమకారులను గుర్తించడానికి ప్రత్యేక కమిటీ వేసి మేనిఫెస్టోలో ఇచ్చిన హామీని అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉద్యమ కళాకారుల జిల్లా అధ్యక్షులు మల్లం వెంకటేశం, చిలుగూరి సత్తిరెడ్డి, బత్తిని రవీందర్,కన్నె కంటి శ్రీనివాసచారి, కొండూరు సత్తయ్య, ఎల్లంకి మహేష్, బొడిగే సుదర్శన్, ఎదురుగట్ల యాదగిరి, ఎదురుగట్ల పెద్ద యాదగిరి, లక్ష్మయ్య సందయ్య, ఐటిపాముల పుష్ప, బురాని మున్నికౌర్, దండ మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.



# ఓటరు జాబితాపై అభ్యంతరాలు తెలియజేయాలి

## సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్




**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్** : రానున్న గ్రామపంచాయితీ ఎన్నికల దృష్ట్యా ఓటరు జాబితాపై ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ రాజకీయ పార్టీ ప్రతినిధులతో కోరారు. శుక్రవారం కలెక్టరేట్ ఛాంబర్‌లో రాష్ట్ర ఎన్నికల సంఘం సూచన మేరకు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ప్రతినిధులతో, జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు తో కలిసి జిల్లా కలెక్టర్ ఓటరు జాబితా తయారి, ప్రచురణ, పోలింగ్ స్టేషన్ల వద్ద జాబితా ప్రచురణ తదితర అంశాలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆగష్టు 28వ తేదీన ఓటరు జాబితాను గ్రామ పంచాయితీలలో ప్రచురించడం జరిగిందని, జిల్లాలో 486 గ్రామ పంచాయితీలలో మొత్తం 6,94,819 మంది ఓటర్లు ఉన్నారని, 4388 వార్డులు ఉన్నాయని, 4403 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామని తెలిపారు. ఈనెల 30న మండల స్థాయిలో రాజకీయ పార్టీ ప్రతినిధుల సమావేశం నిర్వహించడం జరుగుతుందని, ఆగష్టు 30 సాయంత్రంలోపు ఓటరు జాబితాపై ఏమైనా అభ్యంతరాలు ఉంటే లిఖితపూర్వకంగా ఎంపిడిఓలకి తెలియజేయాలని అక్కడికక్కడే సవరించి సెప్టెంబర్ 2న తుది ఓటరు జాబితా ప్రచురించడం జరుగుతుందని స్పష్టం చేశారు. సెప్టెంబర్ 2న తుది ఓటరు జాబితాను వార్డుల ప్రకారం పబ్లిష్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఒక ఓటరుకు రెండు చోట్ల ఓటుకు ఆస్కారం లేదని, ఒక్క చోట మాత్రమే నమోదు చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. చనిపోయిన ఓటర్ల వివరాలను కుటుంబ సభ్యుల ఆమోదం తీసుకొని తదుపరి తొలగిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో జడ్‌పి సిఈఓ అప్పారావు, డిపిఓ యాదగిరి, డిఎల్‌పిఓ నారాయణరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నుండి కొప్పుల వేణారెడ్డి, రాజేశ్వర్‌రావు, ఆజాద్, బిజెపి పార్టీ నుండి హబీద్, క్రాంతి, సిపిఎం నుండి కోట గోపి, బిఆర్‌ఎస్ నుండి బడుగుల లింగయ్య యాదవ్, నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, సత్యనారాయణ, వెంకటేశ్వర్లు, వైఎస్‌ఆర్‌సిపి నుండి రమేష్, సిపిఐ నుండి వెంకటేశ్వర్లు, సిపిఐఎంఎల్ నుండి న్యూడెమోక్రసీ డేవిడ్ కుమార్, ఎలక్షన్ డిటి వేణు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

**కొత్త పరిశ్రమలకు అనుమతులను వేగంగా ఇవ్వాలి**

కొత్త పరిశ్రమలకు అనుమతులను వేగంగా ఇవ్వాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ ఛాంబర్‌లో నిర్వహించిన జిల్లా పరిశ్రమల ప్రోత్సాహక కమిటి, టిజిఐ పాస్ కమిటి సమావేశంలో వివిధ పరిశ్రమలకు సంబంధించిన అనుమతులు తదితర అంశాలపై సమీక్షించారు. పరిశ్రమల ఏర్పాటుకు వచ్చిన దరఖాస్తులను పరిశీలించి సంబంధిత శాఖల అధికారులు సకాలంలో అనుమతులు జారీ చేయాలని కలెక్టర్ చెప్పారు. ఈ సమావేశంలో టిప్రైడ్ పథకం కింద 101 వాహనాలకు రాయితీ మంజూరు చేయడం జరిగిందని, జిల్లాలోని పరిశ్రమలు ముఖ్యంగా రైసు మిల్లుల భద్రతా నిబంధనలను ఉల్లంఘిస్తే తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల మేనేజర్ సీతారాం నాయక్, విద్యుత్ శాఖ ఏడి ఈ అశోక్, జిల్లా టౌన్ అండ్ కంట్రి ప్లానింగ్ అధికారి మాధవి, ఫ్యాక్టరీస్ ఇన్‌స్పెక్టర్ శ్రీదేవి, ఈడి ఎస్‌సి కార్పోరేషన్ ఎల్ శ్రీనివాస్‌లతోపాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.



# శ్రీవివేకానంద యువజన సంఘం ఆధ్వర్యంలో నవరాత్రి ఉత్సవాలు

**ప్రజాపక్షం/కోదాడరూరల్:** కోదాడ మండల పరిధిలోని తొగర్రాయి గ్రామంలో దేవాలయ కేంద్రంలో గత 27 సంవత్సరాలుగా శ్రీ వివేకానంద యువజన సంఘం ఆధ్వర్యంలో అనేక ధార్మిక, అధ్యాత్మిక సాంస్కృతిక సేవా కార్యక్రమాలు జరుగుత్నునాయని, ఎంతో భక్తిశ్రద్ధలతో వినాయక నవరాత్రులు నిర్వహిస్తున్న సందర్భంగా బాలగంగాధర్ తిలక్ ప్రాంగణంలో శ్రీ మహాలక్ష్మి అధ్యాత్మిక కళ్యాణ మండపం నందు గణేష నవరాత్రి ఉత్సవాలు ప్రతిష్టించిన విఘ్నేశ్వరునికి స్థానిక భక్తులు కుటుంబ సమేతంగా స్వామి వారికి ప్రత్యేక పూజలను అర్చకులు  నందుల లక్ష్మి నర్సింహాశాస్త్రి ఆధ్వర్యంలో నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు సమర్పిస్తున్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మామిడి కాశయ్య, కార్యదర్శి పోతురాజు గోపికృష్ణ, విగ్రహదాత కందిబండ శ్రీనివాసరావు, రామలక్ష్మి , సంతోష్, కృష్ణకాంత్, శిరిష పాల్గొన్నారు.

# బిఆర్‌ఎస్ దారిలోనే కాంగ్రెస్

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి** : జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలు కురిసిన నేపథ్యంలో ఇంద్రియాల గ్రామంలో వర్షాల కారణంగా రైతుల వరి పంట తీవ్ర నష్టాన్ని ఎదురుకున్నారు. అదే సమయంలో శివరెడ్డిరెడ్డిగూడెం దంతూరు గ్రామాల మధ్య చిన్నేరువాగుపై బ్రిడ్జి గత 4 ఏళ్లుగా పూర్తి కాక ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్న సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు రైతులను పరామర్శించడానికి చిన్నేరువాగుపై బ్రిడ్జి పనులను పరిశీలించడానికి శుక్రవారం బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గూడూరు నారాయణ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు నరోత్తం రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కొప్పుల యాదిరెడ్డి, ఇతర స్థానిక నాయకులు కలిసి సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఆపార్టీ మండల అధ్యక్షులు మేకల రవీందర్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ మెంబర్ పల్లెకాడి బసవయ్య, మండల జనరల్ సెక్రెటరీలు ముద్దం హరీష్, గంగాదేవి విజయ్, మేకల చొక్కా రెడ్డి, సీత లక్ష్మయ్య, పార్టీ శ్రీనివాస్ రెడ్డి ఉన్నారు.

# సిరిపురంలో సమస్యలు పరిష్కరించాలి



**ప్రజాపక్షం/ రామన్నపేట:** మండలంలోని సిరిపురం గ్రామంలో నెలకొన్న సమస్యలను అధికారులు వెంటనే పరిషకరించాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు బల్గురి అంజయ్య, అంబటి మల్లారెడ్డిలుల అన్నారు. శుక్రవారం సీపీఎం పోరుయాత్రలో భాగంగా సిరిపురం గ్రామంలో  నెలకొన్న సమస్యలపై సర్వే నిర్వహించి వారు మాట్లాడుతూ సిరిపురం నుంచి పెద్దకాపర్తి వరకు బీటీ రోడ్డును నిర్మించానలి, వెలిమనేడు నుంచి తుమ్మలగూడెం వరకు బీటీ రోడ్డును మంజూరు చేయాలని, కాలనీలో డ్రైనేజీ సమస్యలను పరిష్కరించాలని, దోమల, ఈగల నివారణకు పారిశుద్ధ్య పనులు చేపట్టాలన్నారు. తాగునీటి సమస్యలను తీర్చాలని అన్నారు. కార్యక్రమంలో మిర్యాల భాస్కర్, అంబటి సురేందర్, దోమలపల్లి నరసింహా, మోటె స్వామి, మల్లారెడ్డి, సిల్వేరు రమేష్, షరీఫ్, మురళీ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం



**ప్రజాపక్షం/నందికొండ:** హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్‌చంద్ జయంతిని పురస్కరించుకుని స్థానిక మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో జాతీ య క్రీడా దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల మైదానంలో పాఠశాల ప్రిన్సి పాల్ రవికుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో విద్యా ర్థులు, ఉపాధ్యాయులు అధ్యాపకులు పాల్గొన్నారు. ఏటిపి సంతోష్ కుమార్, పిడి జ్యోతి, అరుణ పిఈటి నరసింహ పాల్గొన్నారు.



# ఓటర్ జాబితా పరిశీలన

**ప్రజాపక్షం/కోదాడరూరల్:** ఓటర్లు తమ పేర్లు ఓటర్ జాబితాలో ఉందో లేదో చూసుకోవాలని, ఒక వేళ లేక పోతే పంచాయతీ కార్యదర్శికి దరఖాస్తు చేసుకోవాలని పిఎసిఎస్ చైర్మన్ ఓరుగంటి శ్రీనివారెడ్డి అన్నారు. శుక్రవారం కోదాడ మండల పరిధిలోని గుడిబండ గ్రామంలో జిల్లా కలెక్టర్ అదేశాల ప్రకారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఓటర్ జాబితాలను పరిశీలించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి అన్వేష్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఓటర్ జాబితాలో పేరురాని వారు తప్పులు ఉన్న వాళ్లు, వార్డు మెంబర్‌లో తప్పులున్నా, ఏమైనా లోపాలున్న గ్రామ పంచాయతీలో దరఖాస్తు చేసుకుంటే వెంటనే సరిచేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ఓటర్లు పాల్గొన్నారు.

# రైతులకు నష్టపరిహారం చెల్లించాలి



**ప్రజాపక్షం/మోటకొండూర్** : మోటకొండూర్ మండలంలో ఇటీవల కురిసిన అధిక వర్షాల వల్ల దెబ్బతిన్న పత్తి, వరి పంటల వల్ల రైతులు నష్టపోయారని, నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించాలని సిపిఐ జిల్లా కమిటీ సభ్యులు బోలగాని జయరాములు అన్నారు. ఆయన శుక్రవారం సబ్ రిజిస్టర్ తాసిల్దార్ నాగ దివ్యకు పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జయరాములు మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులు పంట పొలాల్లోకి వెళ్లి పంటలు పరిశీలించి పంటలను అంచనా వేసి నష్టపోయిన రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటలు పూర్తిగా వర్షం వల్ల నీట మునిగి దెబ్బ తిన్నాయని ఎకరాకు పదిహేను వేల రూపాయల చొప్పున రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొల్లూరి ఆంజనేయులు, వడ్డబోయిన మహేందర్, చిన్నబత్తిని రోమన్, కొల్లూరి సుధాకర్, వంగపల్లి సాయిలు, కొల్లూరి రమేష్, కొల్లూరి నగేష్, కొల్లూరి శ్రీహరి, మొగిలిపాక నరసింహ, మామి డాల కనకయ్య, సిహెచ్ టైసన్, బంధనాదం ప్రసాద్, సునీల్, భాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో నిమజ్జనం నిర్వహించాలి

**ప్రజాపక్షం/హాలియా:** ప్రశాంతమైన వాతావరణంలో గణేష్ నిమజ్జనం ఉత్సవాలు జరపాలని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ తెలిపారు. ప్రతి సంవత్సరం మండలంలోని చెక్ పోస్ట్ వద్ద ఉన్న ఎడమ కాలువలో గణేష్ నిమజ్జన ఉత్సవాలు నిర్వహిస్తుంటారు. దీనిలో భాగంగానే ఈ సంవత్సరం కూడా గణేష్ నిమజ్జన ఉత్సవాలు ఎటువంటి ఇబ్బందులు, ప్రమాదాలు, సమస్యలు తలెత్తకుండా ప్రశాంతంగా నిర్వహించాలనే తలంపుతో గురువారం చెక్ పోస్ట్ వద్ద గల ఎడమ కాలువ బ్రిడ్జి ప్రాంతాన్ని సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ, మిర్యాలగూడ డి.ఎస్.పి రాజశేఖర్ రాజులు పరిశీలించారు. ఆయన వెంట సిఐ సతీష్ రెడ్డి, ఎస్సై సాయి ప్రశాంత్, ఎంపీడీవో సుజాత తదితరులు ఉన్నారు.



# విషాదం నింపిన... వినాయక ఉత్సవం!



**ప్రజాపక్షం/ హాలియా:** విద్యుదాఘాతంతో బాలుడు దుర్మరణం మృతుని కుటుంబానికి తీరని వేదన మిగిల్చిన సంఘటన అనుముల మండలం లోని అనుముల గ్రామంలో గురువారం చోటుచేసుకుంది.విషయం తెలుసుకున్న హాలియా సీఐ సతీష్ రెడ్డి, ఎస్ఐ సాయి ప్రశాంత్ లు సంఘటన స్థలానికి చేరుకొని ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు.సంఘటనకు సంబంధించిన వివరాలు స్థానికులు, బంధువులు, పోలీసులు తెలిపిన ప్రకారం ఇలా ఉన్నాయి. మండలంలోని అనుముల గ్రామంలో ని కె.వి కాలనీ వద్ద గణేష్ నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. దీంట్లో భాగంగానే రోజు మాదిరి గణేష్ మండపం వద్ద ఏర్పాటుచేసిన సౌండ్ సిస్టం లో భక్తి గీతాలు పెట్టేందుకు మణికం(11) అనే బాలుడు ప్లగ్గు తీస్తుండగా దానికి విద్యుత్ సరఫరా కావడంతో బాలుడి చేతికి బలంగా తగిలింది. ఈ క్రమంలో బాలుడు దానిని విడిపించుకునేందుకు ప్రయత్నం చేసినా విఫలం కావడంతో మణికంఠ అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. ఇదే గ్రామంలోని కె.వి కాలనీకి చెందిన దండెం మహేందర్, మౌనికల దంపతుల కుమారుడైన మణికంఠ గణేష్ ఉత్సవాలలో చురుకుగా పాల్గొంటున్నట్లు స్థానికులు తెలిపారు. ఇదే విషయమై మృతుని తల్లి మౌనిక పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు ఎస్ఐ సాయి ప్రశాంత్ తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన చెప్పారు.

# నాగరాజుకు సన్మానం



**ప్రజాపక్షం/నార్కట్ పల్లి:** పట్టణ కేంద్రానికి చెందిన యువ ప్రజా సేవకుడు దైదా నాగరాజు గత సంవత్సర కాలం నుంచి నిరుపేదలకు, నిస్సహాయకులు, బాట సారులకు రోజు వారి ఉచిత మధ్యాహ్నం భోజన అన్నదానం మనం స్వచ్ఛంద సంస్థ ద్వారా కార్యక్రమన్ని దిగ్విజయంగా 365 పూర్తి చేసుకున్న సందర్బంగా నార్కట్ పల్లి ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా సభ్యులు శుక్రవారం  నాగరాజు ను శాలువతో ఘనంగా  సన్మానిచారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పురం సంతోష్ కుమార్, ప్రజాపక్షం రిపోర్టర్ రాదారపు రమేష్, గుండెబోయిన సత్యనారాయణ యాదవ్ పాల్గొన్నారు.



# ప్రజలకు అందుబాటులో వైద్యసేవలు

**ప్రజాపక్షం/డిండి:** ప్రజలకు అందుబాటులో అన్ని రకాల వైద్య సేవలు ఉండాలని దేవరకొండ ఎంఎల్‌ఏ నేనావత్ బాలునాయక్ అన్నారు. శుక్రవారం డిండి పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన డాక్టర్ ఫార్మ ప్లస్, ఫార్మసీ క్లినిక్ , అక్షర కంటి హాస్పిటల్‌ను ఎంఎల్ఏ బాలునాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ డిండి పట్టణంలో డాక్టర్ ఫార్మ ప్లస్, ఫార్మసి క్లినిక్ , అక్షర కంటి హాస్పిటల్ ఏర్పాటు చేయడం శుభ పరిణామం అని ఎంఎల్ఏ బాలునాయక్ నిర్వాహకులను అభినందించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. ఈకార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వర్‌రావు, మండల అధ్యక్షులు రాజేష్‌రెడ్డి, రమేష్, రాము పాల్గొన్నారు.

# నిమజ్జన ఏర్పాట్ల పరిశీలన



**ప్రజాపక్షం/నందికొండ:** భక్తులకు ఇబ్బంది కలగకుండా స్థానిక సమ్మక్క సారక్క పుష్కర ఘాట్ వద్ద ఈ గణేష్ నిమజ్జన ఏర్పాట్లు చేశారు ఏర్పాట్లను పరిశీలించేందుకు శుక్రవారం అడిషనల్ కలెక్టర్ నారాయణ అమిత్ మిర్యాలగూడ డి.ఎస్.పి రాజశేఖర్ రాజుతో కలిసి నిమజ్జన ప్రదేశాన్ని పరిశీలించారు.నిమజ్జన సమయంలో ప్రజలకు ఏ విధమైన ఇబ్బందులు , అపాయాలు కలగకుండా రెవెన్యూ, మున్సిపల్,అధికారులు కలిసి సంయుక్తంగా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అడిషనల్ కలెక్టర్ తో రెవిన్యూ అధికారులు, సాగర్ ఎస్ఐ ముత్తయ్య,పెద్దవూర ఎస్ఐ లు ఉన్నారు.

# గణనాథునికి పూజలు

**ప్రజాపక్షం/నార్కట్ పల్లి** : గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా పట్టణంలోని సన్‌షైన్ కాలనీలో ఏర్పాటు చేసిన ప్రత్యేకపు కాగితపు గుజ్జు మహాగణనాథునికి నవరాత్రి పూజలు ఘనంగా నిర్వహిస్తున్నారు.ఈ కాలనీకి చెందిన వారు పర్యావరణం పరిరక్షణ నినాదంతో మట్టి గణపతిని ఏర్పాటు చేసుకున్నట్లు సన్‌షైన్ కాలనీ ప్రెసిడెంట్ కొప్పు రాము తెలిపారు. శుక్రవారం పూజలో భాగంగా ప్రముఖ బిల్డర్ దొండపాటి శ్రీనివాస శైలజ దంపతులు 100 మందికి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమం లో గున్ రెడ్డి లింగారెడ్డి, కంబాల పల్లి అంజయ్య,శివ కుమార్, రాజు తదితరులు పాల్గొన్నారు.



# లాభాపేక్ష లేని విద్యను అందించిన చిన వెంకట్ రెడ్డి



**ప్రజాపక్షం/ నల్లగొండ టౌన్** :స్వాతంత్ర్య సమరయోధుడు, ప్రముఖ విద్యావే త్త కొండకింది చిన వెంకట్ రెడ్డి విద్య ప్రతి పౌరుని ప్రాథమిక హక్కు అన్న నమ్మకంతో విద్యా సంస్థలు నెలకొల్పి, లాభాపేక్ష లేని విద్యను అందించారని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వారి సేవలను కొనియాడారు. శుక్రవారం పట్టణంలోని చిన వెంకట్ రెడ్డి ఫంక్షన్ హాల్ లో ఆయ న దశ దిన కర్మ కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి పాల్గొని ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించివారి కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ రమేష్ గౌడ్, పూర్ణచందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



**వెంకట్ రెడ్డి సేవలు మరువలేనివి :జగదీశ్ రెడ్డి**

దివంగత కొండకింది చిన్న వెంకటరెడ్డి ఎన్నో సామాజిక కార్యక్రమాల్లో, పాలుపంచుకుని విద్యావేత్తగా, సాహితి అభిలాషకుడిగా ఎనలేని సేవలందించారని మాజీమంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంట కం డ్ల జగదీశ్ రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని చిన వెంకట్ రెడ్డి దశదినకర్మ లో పాల్గొని ఆయన పాల్గొని వెంకటరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యాసంస్థలను నెలకొల్పి అనేకమంది విద్యార్థులను తీర్చిదిద్దారని వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ బిఆర్ఎస్ ఫ్లోర్ లీడర్, అభిమన్యు శ్రీనివాస్ పట్టణ పార్టీ అధ్యక్షులు భువనగిరి దేవేందర్ ఉన్నారు.

# అవయవ మార్పిడి ద్వారా లక్షల మంది జీవిస్తున్నారు

**ప్రజాపక్షం/ నల్లగొండ టౌన్**: 40వ జాతీయ నేత్ర దాన పక్షోత్సవాల సందర్భంగా శుక్రవారం నల్లగొండ జిల్లా కోర్టు ప్రాంగణంలో లయన్స్ క్లబ్ ఆఫ్ నల్లగొండ చారిటబుల్ ట్రస్ట్ ఐ డొనేషన్ సెంటర్, జాతీయ అంధత్వ నివారణ సంస్థ, లైన్స్ క్లబ్ ఆఫ్, స్టార్స్ వారిచే నేత్రదానంపై ఏర్పాటుచేసిన అవగాహన శిబిరానికి ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి ఎం నాగరాజు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ అవయవ దానం అనేది వేలాది సంవత్సరాలుగా ఉన్నదని అవయవ మార్పిడి ద్వారా కొన్ని లక్షల మంది జీవిస్తున్నారని తెలిపారు. నేత్రదానం అంటే నల్లటి కనుగుడ్డు పై ఉండే అతి పలుచని పొరను దానం చేయుట మాత్రమేనని, మరణానంతరం నేత్రదానం చేయించా ల ని నేత్రదానంపై అవగాహన కల్పిస్తున్న లయన్స్ క్లబ్ వారికి అభినందనలు తెలిపారు. మరణానంతరం ఆరు నుండి ఎనిమిది గంటలలోగా నేత్రదానం చేయించవలెనని పార్థివ దేహం ఫ్రీజర్ బాక్స్ లో ఉన్నట్లయితే 15 గంటలలోగా నేత్రదానం చేయించవచ్చని తెలిపారు. అనంతరం సభ్యులందరికీ నేత్రదానం అవయవ దాన అంగీకార ప్రతిజ్ఞ పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ,బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ లయన్ కట్ట అనంత రెడ్డి,జాతీయ అంధత్వ నివారణ సంస్థ వైద్యాధికారులు డాక్టర్ సుపర్ణ మహేందర్,డాక్టర్ సాంబశివ రెడ్డి, డాక్టర్ హరినాథ్, లయన్స్ క్లబ్ ఆఫ్ స్టార్స్ అధ్యక్షుడు లయన్ బండా నర్సిరెడ్డి, కార్యదర్శి వెంకటరమణ, కోశాధికారి అంజిరెడ్డి, శివ శంకర్, ప్రవీణ్, డాక్టర్ హరినాథ్ , అడ్వకేట్ అసోసియేషన్ సభ్యులు, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ దామర యాదయ్య తదితరులు పాల్గొన్నారు.



# డబ్బు దొంగిలించిన ఐదుగురు దొంగలు అరెస్ట్



**ప్రజాపక్షం/నల్లగొండ(నకిరేకల్):** బ్యాంకులో డబ్బు డిపాజిట్ చేయడానికి వచ్చిన వ్యక్తి దృష్టి మళ్ళించి అతని బ్యాగు లో నుండి డబ్బులు దొంగిలించిన ఐదుగురు నిందితులను నకిరేకల్ పోలీసులు అరెస్ట్ చేశారని నల్లగొండ డిఎస్‌పి కె. శివరాం రెడ్డి తెలిపారు. శుక్రవారం నకిరేకల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీఎస్పీ మాట్లాడుతూ ఈనెల 25న మధ్యాహ్నం సమయం లో మాద నాగరాజు నల్లగొండ జిల్లా కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకులో గోల్డ్ లోన్ క్లియర్ చేయడానికి మూడు లక్షల రూపాయల నగదును కవరులో పెట్టుకొని బ్యాంకుకు వచ్చి ఒక చేతిలో కవర్ పట్టుకొని మరొక చేతితో ఓచర్ వ్రాస్తుండగా గుర్తు తెలియని నలుగురు మహిళలు బ్యాంకు లోపలి వచ్చి దృష్టి మళ్ళించి వెనకాల నుండి అతని చేతిలోని కవర్‌ను బ్లేడ్ తో కట్ చేసి అందులో వున్న డబ్బుల 2,50,000లు దొంగిలించడం జరిగిందని తెలిపారు. ఈనెల 28న రాత్రి నకిరేకల్ శివారులోని ఎన్‌హెచ్ 65 రోడ్‌లో నకిరేకల్ సిఐ ఎన్.వెంకటేష్ ఆధ్వర్యంలో ఎస్ఐ బి.లచ్చిరెడ్డి,పోలీస్ స్టేషన్ సిబ్బంది యుక్తం గా నగేష్ హోటల్ ముందు వాహనాలను తనిఖీ చేస్తుండగా ఒక ఎర్టీగా కారు లో ఏడుగురు వ్యక్తులు రాగా, వారిని ఆపి విచారించగా ఒకరికి ఒకరు పొంతన లేకుండా సమాధానాలు చెప్పడంతో అనుమానం వచ్చి వారిని విచారించగా దొంగతనం ఒప్పుకున్నట్లు తెలిపారు. వారి వద్ద నుంచి దొంగతనం సొత్తునగదు రూ. 2,32,000 లుఎర్టీగా కార్ రెండు సెల్ ఫోన్లు, ఒక బ్లేడ్ ను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ దొంగతనం కేసు చేదించి నేరస్తులను పట్టుబడి చేసిన పోలీసు అధికారులు అయిన నకిరేకల్ సిఐ వెంకటేష్, ఎస్ఐలు బి లచ్చిరెడ్డి, జి. కృష్ణా చారి సిబ్బంది వై. వెంకటేశ్వర్లు, శ్రీనివాస్,శ్రీకాంత్,వి సురేష్,కె. జనార్ధన్, బి.మధుకర్,జె. లక్ష్మిలను జిల్లా ఎస్‌పి అభినందించారు.



# తెలుగు భాషా దినోత్సవం

**ప్రజాపక్షం/వలిగొండ** : వలిగొండ మండల కేంద్రంలోని పవిత్రాత్మ ఉన్నత పాఠశాలలో శుక్రవారం తెలుగు భాషా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. శుక్రవారం పాఠశాలలో గిడుగు వెంకట రామమూర్తి పంతులు చిత్రపటానికి పూలమాలవేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో సిస్టర్ అల్బీన, సిస్టర్ జెనిఫర్, సిస్టర్ సంగీత, తెలుగు భాష ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాండు, ఉమాదేవి, రాధా, నాగలక్ష్మి , తదితర ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/ రామన్నపేట:** గిడుగు వెంకటరామ్మూర్తి పంతులు జయంతి సందర్భంగా తెలుగు భాషా దినోత్సవాన్ని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం ఘనంగత నిర్వహించారు. ఈ సందర్భంగా కవి, గాయకుడు గద్దం శ్రీను పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తండు కృష్ణకౌండిన్య, వైస్ ప్రిన్సిపాల్ పి.వెంకటేశ్వర్‌రావు, చిన బాబు, లక్ష్మీ నీలిమా, కరుణాకర్, సునీత, అనిత, కిషన్, బ్రహ్మం, రవీందర్‌రావు, శ్రీను, బాలరాజు, శ్రీనివాస్, అమరేందర్, ఆంజనేయులు, నరేష్, రాధిక, శ్రీదేవి, రవి పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ**: వ్యవహారిక భాష ఉద్యమ పితామహులు ఆచార్య గిడుగు రామ్మూర్తి పంతులు జయంతి సందర్భంగా తెలుగు భాషా దినోత్సవాన్ని పట్టణంలో ఘనంగా నిర్వహిచారు. ఈ సందర్భంగా మేరెడ్డి రామచంద్రారెడ్డి గ్రంథాలయ పతంజలి యోగా గురూజీ పొలిశెట్టి లక్ష్మ య్య ఆధ్వర్యంలో తెలుగు బోధకులు గుడిపాటి కోటయ్య, మధుసూదన్‌రెడ్డి, కృష్ణవేణి, శోభారాణి, ఇందిరా, స్రవంతిలను శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో రాచయ్య, గోవర్ధన్‌రెడ్డి, శంకర్‌నాయక్, నరేందర్, సూర్యారావు, వరలక్ష్మి , శివశంకర్, సుజాత, సుస్మిత, తులసీ, వీరారెడ్డి, సుదర్శన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం బండకొత్తపల్లి గ్రామంలోని ప్రాథమికొన్నత పాఠశాలలో శుక్రవారం తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. ఈసందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎర్ర సుధాకర్ మాట్లాడుతూ దేశ భాషలందరూ తెలుగు లెస్సా అని తెలుగు భాష యొక్క ఓనత్యాన్ని విద్యార్థులకు వివరించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీధర్, సుధాకర్, ఉషశ్రీ, మౌనిక, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ మంటపం వద్ద అన్నదానం

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** పట్టణంలోని ఈదులగూడెం 5వ వార్డులో వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మట్టి గణపతి విగ్రహాన్ని నెలకొల్పి పూజలు నిర్వహిస్తున్నారు. శుక్రవారం వార్డులోని ప్రజలకు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ ముదిరెడ్డి నర్సిరెడ్డి, లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు బీఎం.నాయుడులు పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు జానకిరాములు, రావుల వెంకటేశ్వర్లు, భూక్యా వెంకటేశ్వర్లు, ముడావత్ నంద, బైరెడ్డి నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# సమస్యలు పరిష్కరించాలని ఎమ్మార్వో కార్యాలయం వద్ద ధర్నా

**ప్రజాపక్షం/తుర్కపల్లి** : మండలంలో సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం సిపిఎం తుర్కపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో తుర్కపల్లి తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి, తాసిల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ హాజరై మాట్లాడుతూ కొండాపురం గ్రామంలో 2003 సంవత్సరంలో 27 మందికి గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఇంటి పట్టా సర్టిఫికెట్లను ఇవ్వడం జరిగిందని, నేటికీ లబ్ధిదారులకు స్థలం కేటాయించలేదని, వెంటనే లే అవుట్ చేసి లబ్ధిదారులకు స్థలాలు కేటాయించి ఇందిరమ్మ పథకం ద్వారా ఇంటి నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. సిపిఎం మండల కార్యదర్శి పోతరాజు జహంగీర్, మండల కమిటీ సభ్యులు తలారి మాతయ్య, తూటి వెంకటేశం, సిల్వర్ పెంటయ్య, కలమ్మ పాల్గొన్నారు.



# ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం



**ప్రజాపక్షం/వలిగొండ** : జాతీయ క్రీడ దినోత్సవం వలిగొండ మండల పరిధిలోని లోతుకుంట తెలంగాణ మోడల్ స్కూల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారత హాకీ క్రీడాకారుడు మోజర్ ధ్యాన్ చంద్ హాకీ క్రీడకు చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ సంధర్భంగా స్టేట్ లేవల్ అండర్ 19 స్కూల్ గేమ్స్‌లో పాల్గొన్న విద్యార్థులు బి.సాత్విక్, పి.చందన మరియు సీఎం కప్ స్టేట్ లెవల్ వరంగల్‌లో పాల్గొన ఎ.లోకేష్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రైసునిసా బేగం, అయిలయ్య, ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/తుర్కపల్లి** : మండలంలోని మోడల్ స్కూల్‌లో ధ్యాన్ చంద్ జన్మదినం సందర్భంగా శుక్రవారం అయన చిత్రపటానికి పాఠశాల ప్రిన్సిపాల్ శోభారాణి, ఉపాధ్యాయుల బృందం పూలమాలలు వేసి ఆయనను స్మరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొన్న క్రీడాకారులు, ఉపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయుడు పల్లె రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బునాదిగాని కాలువ పరిశీలించిన బిజెపి నాయకులు



**ప్రజాపక్షం/వలిగొండ** : వలిగొండ మండలంలో మూసి పరివాహక గ్రామాలు జలదిగ్బంధంలో ఉన్నాయని బునాదిగాని కాలువ పరిధిలోని గ్రామాల భూములు నీళ్లు లేక వేలవేల బోతున్నాయని బిజెపి నాయకులు అన్నారు. భారతీయ జనతా పార్టీ వలిగొండ మండల శాఖ అధ్యక్షుడు బోళ్ళ సుదర్శన్ ఆధ్వర్యంలో బునాది గాని కాలువ ను పరిశీలించారు. ఈ కార్యక్రమానికి బిజెపి రాష్ట్ర నాయకులు గూడూరు నారాయణ రెడ్డి హాజరై మాట్లాడుతూ వలిగొండ మండలంలో మూసి పరివాహక గ్రామాలు జలదిగ్బంధంలో అల్లాడుతుంటే, ఇదే మండలంలో ఉన్న బునాది గాని కాలువ పరిసర గ్రామాల ప్రజలు నీళ్ల సదుపాయం లేక తమ యొక్క భూములను బీడు భూములుగా ఉంచుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. బునాది గాని కాలువ పనులను ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఏనాడు పట్టించుకోలేదన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు గూడూరు నరోత్తం రెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి కందుల తానేష, జిల్లా నాయకులు మైసొల్ల రామ నర్సు, బిజెపి వలిగొండ మండల ప్రధాన కార్యదర్శి లోడే లింగస్వామి గౌడ్, మండల ఉపాధ్యక్షులు గంగాధరీ దయాకర్, మందుల నాగరాజు, యువర్ మోర్చా జిల్లా నాయకులు బుంగమట్ల మహేష్ పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 2,3న మండల స్థాయి ఎస్‌జిఎఫ్ క్రీడలు

**ప్రజాపక్షం/మర్రిగూడ:** ఎస్‌జిఎఫ్ మండల స్థాయి టోర్నమెంట్ కం సెలక్షన్స్ సెప్టెంబర్ 2, 3 తేదీలలో జడ్‌పిహెచ్‌ఎస్ మర్రిగూడ పాఠశాలలో నిర్వహించనున్నట్లు ఎంఈఓ బిట్టు శ్రీను తెలిపారు. శుక్రవారం మండల వనరుల కార్యాలయంలో ఎంఈఓ అధ్యక్షతన ప్రైవేటు,ప్రభుత్వ పాఠశాలల పీడీలు,పిఈటిలకు సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల స్థాయి ఎస్‌జిఎఫ్ క్రీడల వేదికలపై చర్చించి అభిప్రాయాలను సేకరించినట్లు తెలిపారు.ఇందులో భాగంగానియమ నిబంధనల ప్రకారం అండర్ 14, 17 విభాగాలలో క్రీడలు నిర్వహించనున్నట్లు కబడ్డీ విభాగంలో బరువు అండర్ 14 బాలికలు 48 కేజీలు బాలురు 51 కేజీలు అండర్ 17 విభాగంలో బాలబాలికల కు 55 కేజీల బరువు ఉన్నవారు అర్హులని తెలిపారు. జడ్‌పిహెచ్‌ఎస్ పిడి వేదవతి కి వాట్సాప్ నెంబర్ 7981330587 కి సమాచారం అందించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయుడు వాసుదేవరావు,వేదవతి చిన్న జంగయ్య,నరసింహ రాం ,నరేష్ పాల్గొన్నారు.

# అక్రమ కేసులు కాదు అభివృద్ధిపై దృష్టి పెట్టండి

**-బిఆర్ఎస్ నగర అధ్యక్షులు పగడాల**




**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్** : బిఆర్ఎస్ కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టడం కాదు అభివృద్ధిపై దృష్టి సారించాలని బిఆర్ఎస్ నగర అధ్యక్షులు పగడాల నాగరాజు కాంగ్రెస్ నాయకులకు హితవు పలికారు. బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నగర అధ్యక్షులు పగడాల నాగరాజు, జిల్లా నాయకులు ఆర్‌జెసి కృష్ణ, మగ్బూల్ లు మాట్లాడుతూ గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలతో 48వ డివిజన్‌లో నీరు నిలిస్తే జేసిబిలతో స్థానిక కార్పొరేటర్ పనులు చేస్తే కాంగ్రెస్ నాయకులు ఆ పనులు వారు చేసినట్లు ఫోటోలు దిగుతున్నారని వారు విమర్శించారు. కాంగ్రెస్ నాయకులు స్థానిక కార్పొరేటర్‌పై అబద్ధపు ప్రచారాలు చేయడం సిగ్గు చేటన్నారు. గతేడాది వచ్చిన వరదల్లో ప్రజలకు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సహాయ సహకారాలు అందించారన్నారు. తోట రామారావు మాట్లాడుతూ అభివృద్ధి చేస్తుంటే అక్రమ కేసులు పెట్టడం సరి కాదన్నారు. ప్రజల ఇబ్బందులు తొలగించేందుకు జెసిబిలతో పని చేస్తుంటే కొంత మంది కాంగ్రెస్ నాయకులు వచ్చి మాతో వాగ్వివాదానికి దిగారన్నారు. మమ్మల్ని ఇబ్బందులకు గురి చేసిన వారిపై కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ కార్పొరేటర్లు, నాయకులు మాటేటి నాగేశ్వరరావు, తోట వీరభద్రం, రుద్రగాని ఉపేందర్, వెంకటేశ్వర్లు, అప్పారావు, పాలడుగు పాపారావు, వెంకట్ పాల్గొన్నారు.

# బెదిరింపులకు భయపడే ప్రసక్తే లేదు..

**-కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ల**

**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్** : బిఆర్ఎస్ కార్పొరేటర్, నాయకుల బెదిరింపులకు కాంగ్రెస్ నేతలు భయపడే ప్రసక్తే లేదని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ తెలిపారు. ఖమ్మం నగరంలోని ఆల్లే సాయికిరణ్ ఇంటి వద్ద ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పువ్వాళ్ల దుర్గాప్రసాద్, మేయర్ పునుకొల్లు నీరజ లు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, టిపిసిసి ప్రెసిడెంట్ మహేష్‌గౌడ్ పిలుపు మేరకు ఖమ్మం నగరంలో వరద ప్రాంతాల్లో సేవలు అందించేందుకు ఆల్లే సాయికిరణ్ గురువారం 46వ డివిజన్‌కు వెళ్లారని వారు తెలిపారు. అక్కడ స్థానిక కార్పొరేటర్ భర్త తోట రామారావు సాయికిరణ్ పట్ల దురుసుగా ప్రవర్తించడంతో పాటు దాడి చేసేందుకు ప్రయత్నించారన్నారు. వరదల సమయంలో ప్రజలకు సేవ చేసేందుకు ఎవరైనా వెళ్లవచ్చునని కానీ కార్పొరేటర్ భర్త కాంగ్రెస్ నాయకులపై దాడి చేయడం సరికాదన్నారు. ప్రశాంత వాతావరణమే మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లక్ష్యమని అందుకే కాంగ్రెస్ పార్టీ తరుపున ఎటువంటి దాడులకు ప్రయత్నించ లేదన్నారు. లేనిపక్షంలో ఇటువంటి



బెదిరింపులకు కాంగ్రెస్ నాయకులు భయపడరన్నారు. ఇప్పటికైనా ఇటువంటి బెదిరింపు రాజకీయాలకు పాల్పడవద్దని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఫాతిమాజోహరా, ఏఎంసి ఛైర్మన్ యరగర్ల హన్మంతరావు, నాయకులు బాలగంగాధర్ తిలక్, నాగండ్ల దీపక్‌చౌదరి, మిక్కిలినేని నరేంద్ర, పలువురు కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# అమెజాన్‌కు ఎంపికైన ఎస్‌బిఐటి విద్యార్థిని



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ప్రముఖ అంతర్జాతీయ సంస్థ అమెజాన్‌కు తమ కళాశాల విద్యార్థిని షేక్ పర్వీన్ తభస్సుమ్ ఎంపికైనట్లు ఎస్‌బిఐటి కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ శుక్రవారం తెలిపారు. లేఆఫ్స్ జరుగుతున్న ప్రస్తుత తరుణంలో కూడా ఉద్యోగాలు సాధించడం తమ కళాశాలకు గర్వకారణమన్నారు. కష్టపడి చదివితే తప్పక విజయం సాధిస్తారని అందుకు పర్వీన్ తభస్సుమ్ ఒక ఉదాహరణ అని గుండాల కృష్ణ తెలిపారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా।। జి. ధాత్రి మాట్లాడుతూ కొలాబెరా డిజిటల్ సంస్థకు క్లయింట్‌గా ఉన్న అమెజాన్‌కు క్యాటలాగ్ స్పెషలిస్టుగా తమ విద్యార్థిని ఎంపిక కావడం గర్వించదగ్గ విషయమన్నారు. విద్యార్థులకు తమ కళాశాలలో మొదటి సంవత్సరం నుంచే శిక్షణ అందించడం వల్ల ఇది సాధ్యమైందన్నారు. ప్లేస్‌మెంట్ల విషయంలో హైదరాబాద్‌కు దీటుగా తాము పోటీపడగలుగుతున్నామన్నారు. ప్రిన్సిపాల్ డా।। జి. రాజ్ కుమార్ మాట్లాడుతూ క్యాంపస్ రిక్రూట్‌మెంట్ ట్రైనింగ్, ప్రాబ్లం సాల్వింగ్ స్కిల్స్, కమ్యూనికేషన్ స్కిల్స్, అప్టిట్యూడ్ వంటి వివిధ అంశాలపై శిక్షణ అందించడం వల్ల అంతర్జాతీయ కంపెనీలకు తమ విద్యార్థులు ఎంపికవుతున్నట్లు ఆయన తెలిపారు. క్యాటలాగ్ స్పెషలిస్టుగా తొలుత రూ. 3.50 లక్షల వార్షిక ఆదాయం అందుకుంటుందన్నారు. ఈ సందర్భంగా ఉద్యోగానికి ఎంపికైన పర్వీన్ తభస్సుమ్‌ను కళాశాల యాజమాన్యం అభినందించింది. ఈ కార్యక్రమంలో కళాశాల అకాడమిక్ డైరెక్టర్లు గుండాల ప్రవీణ్‌కుమార్, గంధం శ్రీనివాసరావు, ఎవివి శివప్రసాద్, జె. రవీంద్రబాబు, టిపివో ఎన్. సవిత, కో ఆర్డినేటర్ జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఏర్పాట్లు పరిశీలించిన రాచకొండ కమిషనర్



**ప్రజాపక్షం/బీబీనగర్** : గణేష్ నవరాత్రి ఉత్సవాలు ముగిసిన అనంతరం నిమజ్జనాన్ని శాంతియుతంగా జరుపుకోవాలని రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని బీబీనగర్ పెద్ద చెరువును ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిమజ్జనంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఆయన వెంట యాదాద్రి భువనగిరి జిల్లా డీసీపీలో అక్షన్ యాదవ్, అడిషనల్ డీసీపీ లక్ష్మీ నారాయణ, ఏసీపీ రాహుల్ రెడ్డి, ట్రాఫిక్ డిసిపి మనోహర్, సీఐలు ప్రభాకర్ రెడ్డి, ట్రాఫిక్ సిఐ మధుసూదన్ రెడ్డి, ఎస్సై రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# అన్నప్రసాద వితరణ




**ప్రజాపక్షం/వలిగొండ** : వలిగొండ పట్టణ కేంద్రంలోని శ్రీ రేణుకాదేవి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి డాక్టర్ రాఘవేంద్ర గౌడ్ నికిత దంపతుల ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆస్పత్రి స్థాపించిన నాటి నుండి వినాయక విగ్రహాన్ని ప్రతిష్టించి నవరాత్రులు పూజలు చేసి నవరాత్రులలో భాగంగా డాక్టర్ గంధమల్ల రాఘవేందర్ గౌడ్ నిఖిత దంపతులచే అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆర్థోపెడిక్ డాక్టర్గా మండల, పట్టణ ప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందిస్తూ పలు సేవా కార్యక్రమాలు చేస్తూ వినాయక నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో రేణుక దేవి, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి డాక్టర్లు, వైద్య సిబ్బంది ప్రజలు పాల్గొని ఈ అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# అక్రమంగా గోవులను తరలిస్తున్న వారిపై కేసు



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి** : మండలంలోని పెద్దరావులపెల్లి నుండి పోచంపల్లి మీదుగా అక్రమంగా కబేలాలకు గోవులను తరలిస్తున్న వ్యక్తులను పట్టుకుని కేసు నమోదు చేశారు. పోచంపల్లి ఎస్సై భాస్కర్ రెడ్డి శుక్రవారం తెల్లవారుజమున బొలెరో వాహనంపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, తునికి నుండి ఆవల నానాజీ, రుత్తల రమేశ్, గోళ్ళ వెంకటరమణ అను వ్యక్తులు అక్రమంగా హైదరాబాద్‌లోని, బహదూర్పూర కాబేలలకు ఒక ఆవు నాలుగు ఎద్దులు 4 మగ లేగ దూడలు ఒక ఆడ లేగ మొత్తం 11 పశువులను స్వాధీనం చేసుకొని వాటిని చల్లూర్, రాజాపేట మండలంలోని సహాయోగ నంధిశాల గోషాలకు తరలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.